

మహారాష్ట్ర పర్యటనకు
## మంత్రి పువ్వాడ
- సీఎం కేసిఆర్‌తోడుగా అజయ్ ప్రయాణం
- రెండు రోజులపాటు అక్కడే నేతలు..

2లో


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 26, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ఐఎంఏ సేవలు భేష్..

- ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పుల్లారావు కితాబు
- వైద్య శిబిరానికి అపుర్వ స్పందన
- 600 మందికి వైద్య పరీక్షలు
- 40 మందికి శస్త్ర చికిత్సలకు సిఫారసు

వనం నాగయ్య, కెరటం న్యూస్





ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ సేవలు ప్రశంసనీయమని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఆదివారం ఐఎంఏ ఖమ్మంజిల్లా శాఖ బాగం రంగయ్య మెమోరియల్ పాలి క్లినిక్ సౌజన్యంతో కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ అనుభవం కలిగిన వైద్యులు అధునాతన పరికరాలతో వైద్యపరీక్షలు నిర్వహించడం, ఉచితంగా మందులు అందించడం వైద్యుల, వివిధ ఆసుపత్రుల సేవా భావాన్ని తెలియ జేస్తుందన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్ రావు మాట్లాడుతూ యశోద (కార్డియాలజీ) మమత ఆసుపత్రి ఖమ్మం మరియు శ్రీరక్ష ఆసుపత్రి ఖమ్మం సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఐఎంఏ సభ్యులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించగా డాక్టర్ శశికుమార్ (యూరాలజి), డాక్టర్ వేణుగోపాల్ (నేప్రాలజీ), డాక్టర్ జగదీష్ (న్యూరో సర్జన్), డాక్టర్ ప్రసాద్ వీరగంధం (మోకాలి శస్త్ర చికిత్స విభాగం), డాక్టర్ కృష్ణప్రసాద్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ తన్మయ్ (న్యూరో సర్జన్)తో పాటు మిగతా 2లో..





కలిసికట్టుగా
# పనిచేద్దాం

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తెద్దాం

- కాంగ్రెస్ శ్రేణులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి పిలుపు
- కాంగ్రెస్ పార్టీ హామీలను, రైతు డిక్లరేషన్ మరియు యూత్ డిక్లరేషన్ లోని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం నేలకొండపల్లి మండలం మిగతా 2లో..

శ్రీ అభయ హాస్పిటల్స్ ఆద్వర్యంలో
# మెగా మెడికల్ క్యాంప్ సక్సెస్

- ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నెహ్రూ నగర్‌లో ఆదివారం ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ యూనియన్ ఆధ్వర్యం లో శ్రీ అభయ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కు మార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మనిషికి ఆరోగ్యం అతి ముఖ్యమని తమ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జీవనశాలిని కొనసాగించాలని ఇంటిని పోషించేవారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తను మిగతా 2లో..



# మహారాష్ట్ర పర్యటనకు మంత్రి పువ్వాడ

వనం నాగయ్య, కెరటం న్యూస్

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ నెల 26, 27 తేదీల్లో మహారాష్ట్రలో పర్యటించనున్నారు. సీఎంతో పాటు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటిస్తారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి సాయంత్రానికి సోలాపూర్ చేరుకుంటారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు భారీ కాన్వాయ్‌గా తరలి వెళ్లనున్నారు. ఆ రాత్రి అక్కడే బసచేస్తారు. ఈ సందర్భంగా సోలాపూర్‌లోని పలువురు మహారాష్ట్ర నేతలు, తెలంగాణ నుంచి వెళ్లిన చేనేత కార్మికుల కుటుంబాలు సీఎం కేసీఆర్‌ను కలిసే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మంగళవారం (ఈనెల 27న) ఉదయం సోలాపూర్ జిల్లాలో పండరిపూర్‌కు చేరుకొని అక్కడి విఠోభారుక్మిణి మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోలాపూర్ జిల్లా ప్రముఖ నాయకుడు భగీరథ్ బాల్కే సహా పలువురు నేతలు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తిరిగి ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ వస్తు న్న క్రమంలో దారాశివ్ జిల్లాలోని శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హైదరాబాద్‌కు అదే రోడ్డుమార్గాన చేరుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఖమ్మం ఐఎంఏ సేవలు భేష్...

(మొదటిపేజీ తరువాయి..)

వివిధ రకాల వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 40 మందికి వివిధ విభాగాలకు సంబంధించి శస్త్ర చికిత్సల కొరకు సిఫారసు చేయడం జరిగిందని కిషన్ రావు తెలిపారు. 80 మందికి గుండె సంబంధిత 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మల్లేపల్లి, ముత్తాపురం, రాజేశ్వరపురం గ్రామాలతో పాటు నేలకొండపల్లి, కూసుమంచి పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరానికి వచ్చి వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ తేజావత్ సురేష్, డాక్టర్ బిఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో

# మెగా మెడికల్ క్యాంప్ సక్సెస్

(మొదటిపేజీ తరువాయి..)

సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే తమ కుటుంబాన్ని పోషించుకునే స్టేమినా ఉంటుందన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని కావున సీజనల్ వ్యాధుల పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ రోజు జరిగిన ఉచిత క్యాంప్ లో బీపీ, షుగర్, జ్వరం, జలుబు, కీళ్ల నొప్పులు, థైరాయిడ్ వంటి వ్యాధులకు టెస్టులు చేసి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథుధిగా వచ్చిన నగర గ్రంధాలయ చైర్మన్ ఎండి ఆశ్రిఫ్ ను శాలవాతో సత్కరించారు . ఈ శిబిరంలో శ్రీ అభయ హాస్పిటల్ డాక్టర్లు డా.అహ్మద్ ఖాన్ (ఎండీ జనరల్ మెడిసిన్ ) , డా.ఫణి తేజ (ఎంఎస్ ఆర్థో ), డా.మహబూబ్ బాషా (ఎంఎస్ సర్జన్ ), డా.బ్రహ్మ కుమార్ ( ఎండీ పీడియాట్రిక్ ) వీరితో పాటు ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్నా సి బాలరాజు , నగర అధ్యక్షులు ఎస్.కె హషిమ్ షరీఫ్ , గిరిబాబు , లింగమూర్తి , ఆర్కే చారి , రాజేష్ , ఫరీద్ , కావేరి నాగేశ్వరరావు , షకీల్ , రాము ఇంకా నగర ఎలక్ట్రిషన్ తదితరులు ఉన్నారు.






# కలిసికట్టుగా పనిచేద్దాం

(మొదటిపేజీ తరువాయి..)

గువ్వల గూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో రామసహాయం మాధవీ రెడ్డి పాల్గొని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశం మోడీ కెసిఆర్‌ల ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన రూపొందించిన కరపత్రాలను గడప గడప కు పంచుతూ ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా మాధవీ రెడ్డి మాట్లాడుతూ కళ్ళ బొల్లి మాటలతో భూటకపు హామీలతో అధికారం లోకి వచ్చిన మోడీ, కెసిఆర్ లు 60 సంవత్సరాల కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలను సర్వ నాశనం చేసి ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కారని, దేశం లోని కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య సిచ్చు పెట్టి దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న తరుణం లో దేశాన్ని ఒక్క త్రాటి మీదకు తేవటానికి భారత్ జోడో యాత్ర పేరున కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సుమారు 4080 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ఈ దేశం పట్ల ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీ కి గాంధీ కుటుంబానికి ఉన్న అంకిత భావం ఏంటో నిరూపించారని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాత ప్రజలలో మార్పు వస్తుంది అని నిరూపిస్తూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి మద్దతు ను తెలుపుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఘనవిజయాన్ని ఇచ్చారని, కర్ణాటక స్ఫూర్తి తో తెలంగాణాలో కూడా కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తేవాలి అని అందులో భాగం గా పాలేరు నియోజకవర్గం లోని ప్రతి నాయకుడు కార్యకర్త కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక చెయ్యబోయ్యే సంక్షేమ అభివృద్ధి ఏంటో,9 సంవత్సరాల బీజేపీ, తెరాస (బి ఆర్ ఎస్ ) అధికారం లోకి వచ్చాక ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గడప గడప కు వెళ్లి ప్రచారం నిర్వహించి రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చెయ్యటం కేంద్రలో, రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తేవటమే ధ్యేయం గా కలసి కట్టుగా పని చెయ్యాలి అని పిలుపునిచ్చారు, అనంతరం గ్రామం లోని యువకులకు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కంపిటేషన్ పైన అవగాహన కల్పించి, ఈ క్విజ్ కాంపిటీషన్ లో అత్యధికంగా నమోదు కావాలని గ్రామ యువకులకు విద్యార్థుల కు పిలుపు ను ఇచ్చారు,ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందుల గురునాథరావు,గ్రామ నాయకులు మందారపు శ్రీనివాస్, కల్లూరి చిన్నకోటయ్య, పెద్ద బంగారు, చిన్న బంగారు, సుబ్బు, వీరాస్వామి, కూసుమంచి మంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడిగా

# మల్లెబోయిన వలరాజు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

ఖమ్మం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడిగా మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది మల్లెబోయిన వలరాజు నియమింపబడ్డారు. ఖమ్మం కోర్టులో నూతనంగా ప్రారంభిం చిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ కు ముగ్గురు న్యాయవాదులను నియమించగా,అందులో తెల్దారుపల్లి గ్రామానికి చెందిన వలరాజును నియమించారు. వలరాజు ఎంపికను లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా ఎంపికైన మల్లెబోయిన వలరాజును బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు,బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ,తెల్దారుపల్లి గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు, తమ్మి నేని కోటేశ్వరరావు,సర్పంచ్ సిద్దినేని కోటయ్య, యల్లంపల్లి నాగయ్య, దరిపల్లి కోటయ్య, బోడపట్ల రాజేంద్ర ప్రసాద్, మిత్రులు, బంధువులు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.





విజ్ఞాన ప్రదాత గెంటాల నారాయణరావుకు

# సముచిత స్థానం

- ఆయన దాతృత్వంతోనే లక్షలాదిమందికి అందిన విద్య
- ఎస్ఆర్అండ్బీజీఎన్ఆర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సుడా చైర్మెన్ బచ్చు విజయ కుమార్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లాలో లక్షలాది మందికి విజ్ఞాన ప్రదాత గెంటాల నారాయణ రావు విగ్రహం ఏర్పాటు లోనూ, కళాశాల అభివృద్ధి లోనూ తమ ప్రభుత్వం కీలక భూమిక నిర్వహిస్తుందని సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పూర్వవిద్యార్థుల కన్వినర్ నల్లమోతు తిరుమల రావు అధ్యక్షత న జరిగిన యస్.ఆర్ బీ జీయన్ ఆ ర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమాలోచనాసమితి' ప్రారంభసభలో ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు మంత్రి అజయ్ కుమార్ రూ. 15 లక్షలు మంజూరు చేశారని, పూర్వ విద్యార్థులు చేసిన తీర్మాణాలు పరిష్కారం కొరకు కృషిచేస్తామని అన్నారు. ఇల్లెందు రోడ్డుకు గెంటాల నారాయణ రావు పేరు పెట్టాలని చేసిన తీరమానములతో పాటుఆయన కాంస్య విగ్రహం కు అయిన ఖర్చులో సగం భరిస్తామని హామీనిచ్చారు. యస్ఆర్ బిజీ.యన్.ఆర్ కళాశాల అభివృద్ధిలో గానీ, కళాశాల ను యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలనే డిమాండ్కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,పూర్వ విద్యార్థుల సమాలోచనా సమితి తరపున డా.శీలం పాపారావు,కత్తి నెహ్రూ,పూర్వ విద్యార్థి నాయకులు షౌకత్ ఆలీ,బి.గిరి,వంజాకు లక్ష్మీనారాయణ, మోత్కూరి నాగేశ్వరరావు, యస్కే పాషా, యం పుల్లయ్య, ఆనంద్, అన్నపూర్ణ దేవి,అలవాల నాగేశ్వరరావు, కళాశాల లెక్చరర్ రావులపాటి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నిరంతరం సమాజాన్ని

# అధ్యయనం చేయాలి

- బీవీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవిబాబు పిలుపు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ : రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నిరంతరం సమాజాన్ని అధ్యయనం చేయాలని, ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవిబాబు పిలుపునిచ్చారు. ఈ రోజు ఖమ్మం పట్టణంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఏర్పాటు చేసిన "రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఆత్మీయ సమ్మేళనంలో" ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, రాజనీతి శాస్త్రం పోటీ పరీక్షలో చాలా కీలకమైన సబ్జెక్టుగా ఉందని తెలుపుతూ, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు తమ విద్యార్థులకు నిరంతరం పోటీ పరీక్షల్లో ముందు ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ సందర్భంగా అతిథులకు నూతన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు "రాజ్యాంగ ప్రవేశికను "బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రవి బాబు గారితో పాటు ఇంటర్ మూల్యాంకన అధికారులు డాక్టర్ కుటుంబక శ్రీనివాస్, ప్రవీణ్, జై దాస్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డీపీ గణేష్, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, మల్లికార్జున్, బాలస్వామి, పుల్లారావు, మల్లన్న భాస్కర్, రమా పాల్గొన్నారు.







మున్నూరుకాపులు అన్ని రంగాలలో

# గొప్పగా రాణిస్తున్నరు

- విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు గాను ప్రభుత్వం 20లక్షలు ఇస్తున్నది:ఎంపీ రవిచంద్ర

వనం నాగయ్య, కెరటం న్యూస్

మున్నూరుకాపులు అన్ని రంగాలలో గొప్పగా రాణిస్తున్నారని, అమెరికా, ఇంగ్లాండ్ తదితర దేశాలలో బాగా స్థిరపడ్డారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. అయితే,ఇంతటితో తృప్తి చెందకుండా, రాజకీయ,వ్యాపార రంగాలలో ఇంకా ఎంతగానో ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మ్యాడం అంజయ్య ఆడిటోరియంలో వివాహ పరిచయ వేదిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లే యువతకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 20లక్షలు, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 116 రూపాయలు ఉచితంగా అందిస్తున్నదని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.మహాసభ సుమారు 95ఏండ్లుగా మన కులానికి, సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా ఆయన కాబోయే వధూవరులు,వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, కోశాధికారి లింగిశెట్టి హనుమంతరావుల నాయకత్వంలో ఎంపీ రవిచంద్రకు మంగళ వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రముఖులు సుంకరి బాలకిషన్,మరికల్ పోత సుధీర్ కుమార్, ఈసంపల్లి వెంకన్న, కొండూరి వినోద్, లవంగాల వినోద్, మణికొండ రమేష్, జితేందర్, సత్తేందర్, జైపాల్ రెడ్డి,బిల్లకంటి రవికాంత్ రావు,ఆకుల రామారావు, రాగిశెట్టి శ్రీనివాస్,గోపాల రాధాకృష్ణ, ఆకుల సదానంద్, కొమ్ము శ్రీనివాస్, కైలాష్ రాకేష్, ఎస్పీ క్రాంతి కుమార్, మించు ఆనంద్ రావు, మ్యాడం రామేశ్వర రావు పాల్గొన్నారు.

విజయ కాలేజీలో ఘనంగా

# ఫేర్ వెల్ వేడుక

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు అవుట్ గోయింగ్ విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంతో ఇంజనీరింగ్ విద్యను ముగించుకొని కళాశాల నుంచి బయటకు వెళ్లి పోతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులకు థర్డ్ ఇయర్ విద్యార్థులు సాంప్రదాయకంగా వస్తున్న ఫేర్వెల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పి విజయలక్ష్మి గారు పాల్గొని విద్యార్థులతో తమకున్న అనుభవాలని పంచుకున్నారు, ఎల్లవేళలా విద్యార్థులతో తనకు ఒక ఎమోషనల్ బాండ్ ఉంటదని తెలియజేశారు. తమ విద్యార్థులు నాలుగు సంవత్సరాలు ఇక్కడ చదువుకొని తమతో కలిసి మెలసి ఉండి ఇప్పుడు కళాశాల నుండి వెడలి పోతుండగా కొంచెం బాధగా ఉన్న, వారి యొక్క జీవిత పరమార్థాన్ని నెరవేర్చుకోవడానికి కావలసిన అన్ని వనరులను అందిపుచ్చుకొని వెళ్తున్న%వా%దుకు కాస్త సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థులను సెల్ఫ్ రిలయంట్గా ఎంటర్ప్రే న్యూర్లుగా చేయాలనే ఉద్దేశంతో ఖమ్మంలో ఎక్కడా లేని విధంగా వీ హబ్ ని, ఇంక్యుబేషన్ సెంటర్ ని ఏర్పాటు చేశామన్నారు తద్వారా విద్యార్థులు తమకున్న సాంకేతిక పరిజ్ఞానంతో స్టార్ట్ అప్స్ ని తయారు చేసుకోవచ్చు, మరియు రీసెర్చ్ చేయడానికి దోహదపడుతుందని చెప్పారు. సాంకేతిక పరమైన అన్ని వనరులను కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు, ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు వాటిని ఇంకా బాగా ఉపయోగించుకొని తమ జీవితానికి ఉపయోగపడేలా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జాన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు అకడెమిక్ డీన్ డాక్టర్ వి చిన్నయ్య ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా, కల్చరల్ కన్వీనర్ సాజిదా బేగం, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ ఫరీద్ బాబా వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



ఇల్లు కూల్చివేసిన వారిపై

# చర్యలు తీసుకోండి

- విలేకరుల సమావేశంలో బాధితుడు వడ్లముడి నరేంద్రబాబు ఆవేదన

ఖమ్మం, జూన్ 25 : కెరటం న్యూస్

ఇంటి స్థలంను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇల్లు కట్టుకొని గత ఐదు సంవత్సరాలు నుంచి భార్య, పిల్లలతో నివసిస్తున్న మా ఇంటిని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తప్పుడు ద్రవపత్రాలతో వచ్చి దౌర్జన్యంగా ఇల్లును కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వడ్లముడి నరేంద్రబాబు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లారీ డ్రైవర్గా పనిచేస్తూ కూడగట్టిన డబ్బులతో పదిమల వెంకటేశ్వర్లు, గద్దె భాస్కరాచారి వద్ద 2012లో ఖానాపురం హవేలీ సర్వేనెంబర్ 152, 157లలో 338 గజాల ఇంటి స్థలమును రూ.3.73 లక్షలకు కొనుగొాలుచేసి, రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఇంటి నెంబర్ : 15-2-16/8/జే/ఏ/1, పై ఇంటి పన్ను కట్టుకుంటూ నివసిస్తున్నామన్నాడు. నేను ఇంట్లో లేని సమయంలో జూన్ 23 శుక్రవారం గౌరిశెట్టి గోవర్ధన్ అనే లాయర్, మర్రి మంగమ్మ, మర్రి వీరస్వామి, పెద్ది దనుంజయ్య, సుతారి మెస్త్రీ శ్రీను, మరికొంతమంది వ్యక్తులు, ఖమ్మం అర్బన్ పోలీసులు జెసిబితో వచ్చి ముందస్తు సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా ఇంటిని కూల్చివేసి కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆరోపించాడు. జిల్లా అధికారులు స్పందించి మావద్ద ఉన్న ధ్రువపత్రాలను పరిశీలించి ఇల్లు కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. విలేకరుల సమావేశంలో వడ్లముడి నాగేశ్వరావు పాల్గొన్నారు.



# సభాస్థలిని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

- బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- మూడు లక్షల మందితో బహిరంగ సభ
- హాజరుకానున్న రాహుల్ గాంధీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ప్రజలు బ్రమ్మరథం పడుతున్నారని,ఆ పాదయాత్ర ఈ నెల 28న ఖమ్మం జిల్లాకు చేరుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి సంభానీ చంద్ర శేఖర్ అన్నారు.ఖమ్మం జిల్లా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి సాంబాని చంద్రశేఖర్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ నగర పార్టీ అధ్యక్షులు జవిద్ ప్రతినిధి బృందం రెండున జరిగే భారీ బహిరంగ సభ స్థలాన్ని ఎస్ఆర్బిజెయన్అర్ కాలేజ్, సర్దార్ పటేల్ స్టేడియం పరిశీలించారు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదిలాబాదు జిల్లా బొద్ నియోజకవర్గంలో ప్రారంభమైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాద యాత్ర 15 జిల్లాలు ముగించుకుని ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందని,ఈ పాదయాత్ర ముగింపు సభను ఖమ్మం నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ భారీ భహిరంగ సభను 3లక్షల మంది కార్యకర్తలతో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ ఛీఫ్ రాహుల్ గాంధీ హాజర వుతారని,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నీ సెగ్మెంట్స్ నుండి సభకు భారీగా ప్రజలు హాజరు కాబోతున్నారని ఆయన అన్నారు.

# రూ.1000 కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్యవైశ్యులలో నిరుపేదలు , వెనకబడిన వారు చాలామంది ఉన్నారు. వారు గుమస్తా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినారు. ప్రకటించి ఐదు సంవత్సరముల అయిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదన్నారు. ఆర్యవైశ్యులు నిరాశ నిస్పృహలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా1000 కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహా రావు కోరారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ పల్లపోతు ప్రసాద రావు, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చారుగుండ్ల నరసింహమూర్తి, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, పుల్లఖండం చంద్రశేఖర్, నాళ్ళ శ్రీనివాసరావు, మాధవరపు నాగేశ్వరరావు, మిర్యాల వెంకటరమణ గుప్తా, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, వేములపల్లి మల్లికార్జున రావు, పల్లపోతు గోపాలకృష్ణమూర్తి, సముద్రాల పాపారావు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# పీపుల్స్ మార్చ్ ముగింపు సభను విజయవంతం చేయండి

- మాజీ మంత్రి సంబాని చంద్ర శేఖర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



జూలై 2 నుండి 5వ తేదీలోపు తేదీలోపు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆద్వర్యంలో ఖమ్మంలో నిర్వహిం చనున్న పీపుల్స్ మార్చ్ బహిరంగ సభను విజయ వంతం చేయాలని మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్ కోరారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అ ధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... పీపుల్స్ మార్చ్ ముగింపు సభకు పట్టణ, మండల గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంభాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ... ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు హత్ సే హత్ జోడో యాత్ర స్ఫూర్తితో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జులై నెల 2 నుండి 5వ తేదీలలో ఖమ్మం జిల్లాలో ముగు స్తుందని, అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అది నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆరోగ్యం సహకరించక పోయినా ప్రజల మధ్యే తిరుగుతూ భట్టి విక్రమార్క చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. సీఎల్పినేత భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోద్ నియోజక వర్గం పిప్పిరీ గ్రామంలో మొదలు పెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. అందులో భాగంగా పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు నాయకత్వంలో పొన్నేకల్లు దగ్గర పీపుల్స్ మార్చ్ పైలాన్ ఆవిష్కరించడం జరుగుతుందని అనంతరం ముగింపు సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. నగర పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు భారీగా జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సి పోట్ల నాగేశ్వరరావు, పాలేరు పీసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు, వైరా పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాడ్లపల్లి సంతోష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిధ్ హుసేన్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కొండూరి కిరణ్, నాయకులు హఫీజుద్దీన్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, తోట జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత, నిర్మాణం, సిద్ధాంతమే కమ్యూనిస్టుల బలం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ
- డబ్బు, మద్యంతో ఎన్నికల గెలవచ్చు కానీ.. ప్రజల మనసులు గెలవలేరు: బండి రమేష్

వనం నాగయ్య, కెరటం న్యూస్




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం తిరుమలాయపాలెం మండల స్థాయి క్లాసులు మొదటిరోజు స్థానిక తిరుమల గ్రామంలో ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ క్లాసులో ప్రారంభం సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ గారు ముఖ్యంగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఉదయం పార్టీ నిర్మాణం,కార్యక్రమం పాటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ గారు బోధించారు. అనంతరం సాయంత్రం క్లాసును ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద రాజకీయాలు క్లాసులో పిట్టల రవి బోధించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపల్గా మండల కార్యదర్శి కొమ్ము శీను వ్యవహరించారు. మాట్లాడుతూ డబ్బు మందు తోనే ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలవచ్చును ప్రజల మనసులు గెలవలేరని, ప్రజల మనసులు గెలవాలంటే వారికి దగ్గరగా ఉండాలని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, అట్లా చేయగలిగే వాళ్ళు ప్రజలకు దగ్గరగా ఉండేవాళ్ళు ప్రజల మనసులు తెలుసుకోగలిగే వాళ్ళు కమ్యూ నిస్టులు మాత్రమే ఆయన ఈ సందర్భంగా అన్నారు. అందుకే కమ్యూనిస్టు ఎవరికి భయపడాల్సిన పనిలేదని ప్రజల మధ్యలో ఉండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాస్ సందర్భంగా బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ కమ్యూనిస్టుల బలం ఐక్యత నిర్మాణం సిద్ధాంతమేనని, ఈ బలంతోనే పేద ప్రజల సమస్యల మీద పోరాటాలు చేయాలని , పార్టీని సిద్ధాంతం ఆధారంగా నడిపించి నిర్మాణం పరిస్థితి తీసుకొని ఐక్యతతో ముందుకు పోవాలని ఆమె బోధించారు.ఈ సందర్భంగా రెండవ క్లాసులో పెట్టల రవి బోధిస్తూ స్వతంత్ర పోరాట కాలం నుంచి నేటి వరకు ఆర్ఎస్ఎస్ వాళ్లు మతోన్మాద రాజకీయాలతోనే ప్రజల మధ్య చీలికలు తీసుకుని వచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తూనే ఉందని అట్లాంటి రాజకీయాలు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన అన్నారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఎం ఢిల్లీ నుంచి గల్లీ దాకా పోరాటాలు చేస్తుందని ఆ పోరాటంలో ప్రజలందరిని కలుపుకొని రావాలని దాని కార్యకర్తలు కావాలని అన్నారు. ఈ క్లాసులో జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ రావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జ్ షేక్ బషీరుద్దీన్, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య బింగి రమేష్, తుళ్లూరు నాగేశ్వరరావు, నాగాటి సురేష్ దాసరి మహేందర్, వషపొంగు వీరన్న, నిరుసుల వెంకటేష్, శభాష్ రెడ్డి,వెంకన్న, వీరన్న ప్రసాదు రమేష్, వెంకట్రామిరెడ్డి, మల్లయ్య, వెంకన్న, యశోద, పుష్పమ, లలిత తదితరులు పాల్గొన్నారు.